
కె.విశ్వనాథ్
హేరంబ చిత్ర మందిర్
మాంగల్యానికి మరోముడి
సంగీతం: కె.వి.మహదేవన్ మాటలు: గొల్లపూడి
1976

నటీ నటులు

జయప్రద, రమాప్రభ, జయమాలిని, గిరిజ, ఝాన్సీ, లక్ష్మి, జానకి,
కల్పన మరియు బేబి వరలక్ష్మి
చలపతి, దేవదాసు, లక్ష్మీకాంత్, కాకరాల, మాడా, మల్లాది సత్యనారాయణ,
కె. కె. శర్మ, వీరభద్రరావు, నందకిషోర్, విఠల్ ప్రసాద్,
సూర్యనారాయణ మరియు చంటిబాబు

అతిథి నటులు

జయసుధ, అల్లు రామలింగయ్య మరియు గుమ్మడి

కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం :
కె. విశ్వనాథ్, B. Sc.

నిర్మాత :
నాచు శేషగిరిరావు, B. A. (S. P. L.)

రిలీజ్ : శ్రీ ఫిలింస్

వెల : 10 పైసలు

కథా సంగ్రహం

వైవాహిక జీవితాన్ని గురించి పంచరంగుల కలలుకన్న ఆడపిల్ల మెడలో ఒక ఆధునిక యువకుడు మూడుముళ్ళు వేశాడు. పెళ్ళి పీటలమీద అతనికి పెళ్ళిమంత్రాలకంటే క్రికెట్ కామెంటరీ చెవుల్లో మారుమ్రోగుతోంది. అతనికి పెళ్ళంటే ఒక ఒప్పందం. ఆడదంటే ఒక అవకాశం. ఆడది వేలికి ముడివేసిన రబ్బరుబంతి లాంటిదని ఆ మగాడి ఉద్దేశం. నేలకేసి కొట్టి-వెనక్కి వస్తుంది. దూరంగా పారెయ్-కాళ్ళదగ్గర పడుతుంది. అంతే.... అంతకన్న ఆడదానికి విలువలేదు, ఆ అమ్మాయి జీవితంలో కన్నకలలు మొదటిరోజునుంచే కరిగిపోవడం ప్రారంభించాయి. ఆవిడ ఆస్తుల్ని ఆశించలేదు; ఆడంబరాలకి అర్రులు చాచలేదు. భర్తతో ఏడడుగులు నడిచిన పుణ్యానికి అర్థం చేసుకొనే నేస్తాన్ని, ఆదరించే ఆప్తుడినీ ఆశించింది. మనశ్శాంతితో మనువు సాగించాలని తాపత్రయ పడింది. ఆమె అణకువ అతని అలవాట్లని మౌనంగావేసే ప్రశ్నలా భావించాడు. మగవాడి అహంకారం తిరగబడింది. ఆమెని అవమానించాడు. కొట్టాడు. ఇంట్లోంచి బయటికి గెంటాడు.

ఇది పాతకథ తరతరాలుగా మగాడిచేతుల్లో ఆడది అనుభవిస్తున్న కథ.

పాటలు

పాట నెం. 1

రచన :
వేటూరి సుందరరామమూర్తి

పాడినవారు :
ఎస్.పి. బాల
సుబ్రహ్మణ్యం,
ఎల్. ఆర్. ఈశ్వరి

కోరస్ : అంతా మరుపే మైమరుపే – నీ
అందం మెరుపే కొసమెరుపే –
హ్యాపీ బర్త్‌డే – హ్యాపీ బర్త్‌డే–

రోసీ : థాంక్‌యు థాంక్‌యు లవ్ బర్డ్స్
షౌ టు థాంక్‌యు – నో వర్డ్స్!

కోరస్ : రోసీ – రోసీ – డార్లింగ్

రోసీ : మనసుకు వయసేలేనినాడు మగవాడు
వయసు వాలితే సొగసు వాడితే
పగవాడు

సుబ్బారావ్ : అనగనగా ఒక పిలగాడు –
అతని పేరే మగవాడు
అతికాడంటే అతగాడు –
బ్రతుకంతా జతగాడు
రోసీ రోసీ డార్లింగ్....,

సుబ్బారావ్ : నీడ(?)చ్చినా తోడు లేనిదే
బ్రతుకలేనిదీ ఆడదీ
ఈడు వచ్చినా జోడు లేనిదే
పూతపట్టని మోడదీ

రోసీ : నవ్వుల పువ్వుల దూసుకుని
నవనవలన్నీ దోచుకునే
నంగనాచి ఈ మగవాడు
నాకెందుకులే ఇతగాడు–
రోసీ రోసీ డార్లింగ్....

పాట నం. 2

రచన :
సి. నారాయణరెడ్డి

పాడినవారు :
ఎస్. పి. బాల
సుబ్రహ్మణ్యం, పి. సుశీల

చి

పల్లవి

అతడు : పిల్లగాలి వేచింది నీ పల్లవికోసం
మల్లెపొద వేచింది మన అల్లిక కోసం
గలగలా కదలిరా
గంగలా యమునలా....
॥పిల్లగాలి॥

చరణం

ఆమె : గంగాధరుడవు నీవైతే – త
రంగాల రాగాలతో చేరుకోనా
యమునాతీర విహారివి నీవైతే
కమనీయ రసగీతినై మ్రోగిపోనా

అతడు : తళతళ – తరలిరా
తరగలా – నురగలా ॥పిల్లగాలి॥

చరణం

ఆమె : పలికించే జీవనాదం నీవైతే
శిలలైనా రవళించవా
కదలించే నటరాజువు నీవైతే
పదములవే నర్తించవా ॥పిల్లగాలి॥

పాట నెం. 8

రచన : పాడినవారు :
వేటూరి సుందరరామమూర్తి పి. సుశీల

డోంట్ లుక్ లైక్ దట్ డార్లింగ్
మై హర్ట్ ఈస్ బర్నింగ్

పల్లవి : తాగిన తప్పాయెనా స్వామీ నే
తాగిన తప్పాయెనా....

తాగిన నీ నో[illegible]ాగిన తప్పనుట
తగునా ఈ చో[illegible] మనకే తగులాట॥

చరణం1 : చవిచూడగ లేదు నవజీవన మధువు
చల్లనకాదాయే జాబిలి ఋతువు
తలలోన విరులాయె తలపులా
విరులాయె
తలచి చూడనా వలపే వగపాయె....॥

చరణం2 : పూనక మేదో పూని వచ్చితిని
పానక మేలరా పామరుడా
మధువు తాగువేళర మనసు
నిలుపజాలర
బెదురు చూపులేలర-కదలి రావవేలరా
పెదవు లెందెరా ఎదలు మందెరా

వగ 'మిగుల పొగిలి
సెగల పగల రగిలి—గుండె పగిలి — ॥

పాట నెం. 4

రచన : సి. నారాయణరెడ్డి

పాడినవారు : ఎస్. పి. బాల సుబ్రహ్మణ్యం, పి. సుశీల

పల్లవి

అతడు : ఈ తీగ పలికినా —
నా గొంతు కలిపినా
ఉదయించే ఆ గీతం నీకోసం
॥ఈ తీగ॥

అనుపల్లవి : తీగమార్చి చూడమంటే
స్వరంమార్చి పాడమంటే
ఆ గీతం జీవితానికే చరమగీతం,
అదే చివరి గీతం
॥ఈ గీత॥

చరణం 1 : కడలి లోనిది ఉప్పునీరనీ కలిసే
సెలయేరు తిరిగి పోవునా

కళలు తరిగే జాబిలి ఐనా వెన్నెల
దానిని వీడిపోవునా

దాహంతీర్చే మధువే తన ధర్మపత్ని
అని అనుకుంటే

పవిత్ర మంగళసూత్రం ఒక
పలుపుతాడనీ అనుకుంటే

పోడూ ఒక మగవాడేనా
వాడిదీ ఒక బ్రతుకేనా ? ॥ఈ తీగ॥

చరణం 2

ఆమె : కదలలేని శిలపైన ఎందుకో
తీరని మమత

అతడు : ఆ శిలయే గుడిలో వుంటే అది
కాదా దేవత

ఆమె : కొడిగట్టిన దీపం పైన ఎందుకంత
సానుభూతి

అతడు : ఆరాధించే మనసుంటే అది కాదా
జీవనజ్యోతి.... ॥ఈ తీగ॥

పాట నెం. 5

రచన : పాడినవారు :

వేటూరి సుందరరామమూర్తి పి. సుశీల

పల్లవి : ఇదికూడా ఒక నవ్వే – అది
శృతిలో వుంటే నీ నవ్వే–
ఇదికూడా ఒక పాటే – అది
శృతిలో వున్నా అపశృతే ॥ఇది॥

చరణం : పదుగురిలో చేసిన బాసలు

పెదవి [illegible]రి మాటలేనా
నడచిన ఆ ఏడడుగులు
పడకటింటి వరకేనా ? ||ఇది||

చరణం : అడగలేదు ఏ వరాలు
అడిగినా ఏ వివరాలు
అడిగిందల్లా ఒకటే-నీ
ఒడిలో తలదాచుకునే చోటే- ||ఇది||

చరణం : అది కూడా చేదయితే
ఇది కూడా ఒక పాటే-అది
శృతిలో వున్నా అపశృతే
ఇది కూడా ఒక నవ్వే-అది
శృతిలో వుంటే నీ నవ్వే ||ఇది||

స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, విజయవాడ - 520004.

సాంకేతిక నిపుణులు

మాటలు	: గొల్లపూడి	పబ్లిసిటీ డిజైనర్	: ఈశ్వర్
సంగీతం	: కె. వి. మహదేవన్	పబ్లిసిటీ	: పీకే యడ్వర్‌టయిజర్స్
పాటలు	: డా॥ సి. నారాయణరెడ్డి వేటూరి సుందరరామమూర్తి	స్టిల్స్	: శ్యామ్
		సహకార దర్శకులు	: యం. అప్పారావు, విజయకుమార్
గాయనీ గాయకులు	: సుశీల, యస్. పి. బాల సుబ్రహ్మణ్యం, యల్. ఆర్. ఈశ్వరి	ప్రొడక్షన్ మేనేజర్	: వి. జగ్గయ్య
		ఆఫీస్-ఇన్‌ఛార్జి	: మెంటే రంగారావు
కెమెరా	: బి. రామచంద్రయ్య	స్టూడియో	: వాహిని, ప్రసాద్, ఎ.వి.యం.& మెజస్టిక్
కళ	: వి. భాస్కరరాజు		
మేకప్	: జయకృష్ణ	రికార్డింగ్-రీరికార్డింగ్	: స్వామినాథన్, విజయా గార్డెన్స్
కేశాలు	: కె. జానూబాయ్		
దుస్తులు	: కృష్ణ	లాబొరేటరీ	: విజయ, రంగనాథన్

